నేడు పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం

బంట్వారం, సెప్టెంబర్ 21: బంట్వారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం ఉదయం 11 గంటలకు స్థానిక సంఘం కార్యాలయంలో చైర్మన్ రామ చంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు సీఈవో బ్రహ్మం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. . సభ్యులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

నేడు విద్యుత్ సరాఫరాకు అంతరాయం

వికారాబాద్, సెప్టెంబర్ 21 : వికారాబాద్ పట్టణంలో విద్యుత్ మరమ్మతు పనుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని డీఈ సంజీవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరాఫరాను నిలిపి వేస్తున్నామని, ఇందుకు విద్యుత్ వినియోగదారులు పూర్తిగా సహకరించాలని కోరారు.

నేడు వెంకటయ్య సంస్మరణ సభ

పరిగి, సెప్టెంబర్ 21: ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన పరిగి మండలం కాళ్లాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య సంస్మరణ సభ ఆదివారం ఉ. 10.30 గంటలకు పరిగిలోని కేఎన్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరుగుతుందని వెంకటయ్య కుమారుడు భరత్‌చంద్ర, మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటయ్య, బలహీనవర్గాల సంఘాల నాయకురాలు సునంద, ఉద్యోగ సంఘాల నాయకులు శ్రీనివాస్ లఖ్నాపూర్, శ్రీనివాస్ మంచన్‌పల్లిలు తెలిపారు. నియోజవకర్గంలోని అంబేద్కర్, పూలే, యువజన సంఘాలు, అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, రాజ కీయ పార్టీల నాయకులు, కుల సంఘాల పెద్దలు హాజరుకావాలని వారు కోరారు.

నేడు ఉచిత మెగా హెల్త్ క్యాంప్

యాలాల, సెప్టెంబర్21: తాండూరు పట్టణంలోని వైట్ ప్యాలెస్‌లో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను నిర్వహిస్తున్నట్లు జమియతే ఏ ఉలేమా జిల్లా కార్యదర్శి అబ్దుల్ రహ్మన్ అథ్వర్ తెలిపారు. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డితో పాటు కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. ఈ క్యాంపు కేర్ హాస్పిటల్, ఇంటిగ్రేటెడ్ హాస్పిటల్, ఎన్టీఆర్ ట్రస్ట్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ధారూరు, సెప్టెంబర్ 21: మండల పరిధిలోని కొండాపూర్ కలాన్ గ్రామంలో విజన్‌సిక్స్ ఆసుపత్రి గోల్కొండ హైదరాబాద్ వారి సహకారంతో గ్రామ మాజీ సర్పంచ్ పరమేశ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సుమారుగా వంద మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. వైద్య పరీక్షల అనంతరం ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో విజన్ సిక్స్ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, నాయకులు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

దోమ, సెప్టెంబర్ 21: మండల పరిధిలోని బొంపల్లి గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త నర్సింహులు తల్లి కమలమ్మ శుక్రవారం మృతి చెందింది. గ్రామ బీజేపీ కార్యకర్తలు బాధిత కుటుంబాన్ని పరామర్శించి పది వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు.

పరిశుభ్రతతో వ్యాధులు దూరం

సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ ఆనంద్‌రావు

పరిగి, సెప్టెంబర్ 21: ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులకు దూరంగా ఉండవచ్చని పరిగి తహసీల్దార్ ఆనంద్ రావు సూచించారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం పరిగిలోని జెడ్పీహెచ్ఎస్ నెం.2లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలని, విద్యార్థులు సైతం తమ కుటుంబసభ్యులను ఈ అంశాలపై చైతన్యం చేయాలన్నారు. చెత్తను సైతం ఎక్కడపడితే అక్కడ పారవేయరాదన్నారు. తడి , పొడి చెత్తను వేరు చేసి చెత్త సేకరణ వాహనాల్లోనే వేయాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, మేనేజర్ నరేశ్‌కుమార్, పాఠశాల ప్రధానో పాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

కొడంగల్/బొంరాస్‌పేట, సెప్టెంబర్ 21: బొంరాస్‌పేట మండలంలోని పూర్యానాయక్‌తండా, ఎన్కేపల్లి, టేకులగడ్డతండా, దుద్యాల, కొడంగల్ ప్రభుత్వ పాఠశాలల్లోని 240 మంది విద్యార్థులకు కిసాన్ బంధు సహకారంతో టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ గత 13 సంవత్సరాల నుంచి కిసాన్‌బంధు మిత్రులు ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు విద్యార్థులకు ఏటా బ్యాగులు, నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్నారని, వీరి సహాయాన్ని మరువలేమని అన్నారు. కార్యక్రమంలో కిసాన్‌బంధు వ్యవస్థాపకులు సతీష్, సువర్చల, సాయి, నిత్య, జీహెచ్ఎంలు హరిలాల్, రవీందర్‌గౌడ్, ఉపాధ్యా యులు చంద్రశేఖర్, గోపాల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అండర్ బ్రిడ్జి నిర్మాణానికి స్థల పరిశీలన

నవాబుపేట, సెప్టెంబర్21: మండల పరిధిలోని కొజ్జవనంపల్లి గ్రామం సమీపంలో ఉన్న రైల్వే లైన్ కింద నుంచి వాహనాలు వెళ్లేందుకు వికారాబాద్ ఆర్డీవో వాసుచంద్ర స్థలాన్ని పరిశీలించారు. శనివారం నవాబుపేట మండలం తహసీల్దార్ జయరాంతో కలిసి కొజ్జవనంపల్లి గ్రామ రైతులతో సమావేశమాయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో వాసుచంద్ర మాట్లాడుతూ అండర్ బ్రిడ్జి వేసే ముందు రైతులతో మాట్లాడి పనులు చేయాలనేది ప్రభుత్వ ఆలోచగా తెలిపారు. అండర్ బ్రిడ్జి వేసే సమయంలో ఏమైనా చిన్న ఇబ్బందులు ఉంటే రైతులు సహకరించాలని సూచించారు.

దశలవారీగా అభివృద్ధి పనులు

■ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు ■ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం ■ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

పెద్దేముల్ : వంటగ్యాస్ లబ్ధిదారులకు సబ్సిడీ ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేస్తున్న తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు/పెద్దేముల్ / తాండూరు రూరల్ సెప్టెంబర్ 21: తాండూరు నియోజకవర్గంలో దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గంలోని తాండూరు పట్టణం, పెద్దేముల్, తాండూరు మండల పరిధిలోని గ్యాస్ లబ్ధిదారులకు మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500 లకే గ్యాస్ సబ్సిడీ పత్రాలను అందజేశారు. అంతకు ముందు ఇందిరమ్మ కాలనీలో రూ.20 లక్షలతో సైడ్ డ్రైన్ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎన్ని కల్లో ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తామన్నారు. మహిళలకు చేయూతను అందించేందుకు పావల వడ్డీకే రుణాలు ఇచ్చే పథకం తిరిగి ప్రారంభించినట్లు ప్రకటించారు.

త్వరలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. కోట్‌పల్లి ప్రాజెక్టు, శివసాగర్ ప్రాజెక్టుతో పాటు నియోజకవర్గంలోని ఆనకట్టల పనులు పూర్తి చేసి రైతులకు సాగు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. తాండూరు నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకు వచ్చి విద్య, వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తామన్నారు. రాబోయే రోజుల్లో ఐటీఐ కళాశాల, నర్సింగ్ కళాశాల, ఇంటిగ్రేటేడ్ స్కూల్స్ కూడా ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. పేదల కోసం ప్రభుత్వం పని చేస్తుందని వివరించారు. సంక్షేమ, అభివృద్ధి ఫలాలు పేదలకు అందేలా కృషి చేయాలని కోరా రు. రానున్న ఐదేండ్లలో తాండూరును అన్నిరంగాల్లో ఆదర్శంగా మారుస్తామన్నారు. అందుకు నియోజకవర్గంలోని నేతలు, అధికారులు, ప్రజలు సహకరించాలని కోరా రు.

పెద్దేముల్.మండలంలో సుమారు 13 వేల మంది గ్యాస్ లబ్ధిదారులు ఉండగా, అందులో 6 వేల పైచిలుకు వారికి సబ్సీడీ వర్తించిందని, మిగతావారు కూడా వివరాలను సరిచూసుకొని అప్లైచేస్తే వారికి కూడా వస్తుందన్నారు. రూ.31 వేల కోట్లతో రూ.2 లక్షల రుణమాఫీ చేశామని, వచ్చే నెల 1వ తేదీ నుంచి అందరికీ రేషన్ కార్డులను కూడా పంపిణీ చేస్తామన్నారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, డీసీసీబీ జిల్లా వైస్ చైర్మన్ రావిగౌడ్ తదితరులున్నారు. పెద్దేముల్ మండల ఎమ్మార్వో కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ధారా సింగ్, పి.నారాయణరెడ్డి, కె.గోపాల్, మండల స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, ఎంపీడీవో జర్నప్ప, ఎంపీవో రతనసింగ్, ఎమ్మార్వో కె.కిషన్, ఏసీడీపీవో లక్ష్మీ,కోట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ అంజయ్య, శోభమ్మ, డీవై నర్సింహులు, కె.గోపాల కృష్ణ, రవిశంకర్, ఎన్.ఎల్లారెడ్డి, పెండ్యాల ప్రవీణ్ కుమార్ గుప్తా, ఇందూరు ప్రకాశ్, వడ్ల ఆనందం, లొంక నర్సింహులు,సర్దార్ ఖాన్, విద్యాసాగర్, మల్లేశం, లాల్‌రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజుల్లో జంతు జనన నియంత్రణ కేంద్రం

పరిగి: నూతనంగా ఏర్పాటు చేస్తున్న జంతు జనన నియంత్రణ కేంద్రం వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి సదానందం

పరిగి, సెప్టెంబర్ 21 : పరిగిలో రెండు రోజుల్లో జంతు జనన నియంత్రణ కేంద్రం ప్రారంభించనున్నట్లు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సదానందం తెలి పారు. శనివారం పరిగిలో నూతనంగా ఏర్పాటుచేస్తున్న జంతు జనన నియంత్రణ కేంద్రం భవనాన్ని మున్సిపల్ కమిషనర్ వెంకటయ్యతో కలిసి ఆయన సందర్శిం చారు. ఈ కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లు స్వయంగా ఆయన పరిశీలించారు. కుక్క లను పట్టిన తర్వాత ఉంచే బోన్‌లు, కు.ని. ఆపరేషన్‌ల తర్వాత ఉంచనున్న బోన్‌లు, ఇతర ఏర్పాట్లు పరిశీలించడంతోపాటు వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిరంతరం కుక్కలకు కు.ని. ఆపరేషన్‌లు చేసేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఏర్పాట్లపై జిల్లా కలె క్టర్‌కు నివేదిక సమర్పించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గడిసింగాపూర్ జేవీవో సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్: కుక్కల జనన నియంత్రణ చేపట్టేందుకు గాను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొడంగల్ ప్రభుత్వ పశు వైద్య శాలలో జంతు జనన నియంత్రణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పశువైద్యాధికారి డా.నోహ శనివారం తెలిపారు. ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్న కుక్కల బెడదను దూరం చేసేందుకు గాను ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వాటిలో సంతానోత్పత్తి నిరోధక శస్త్ర చికిత్సలను నిర్వహిం చన్నుట్లు తెలిపారు.

పాఠశాల అభివృద్ధికి సహకరించాలి

తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతున్న జీహెచ్ఎం హరిలాల్

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 21 : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు సహకరించాలని బొంరాస్‌పేట జడ్పీ ఉన్నత పాఠశాల జీహెచ్ఎం హరిలాల్ అన్నారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల చదువును తల్లిదండ్రులు ఇంటి వద్ద పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో కూడా శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి వారి ముందు విద్యార్థుల సామర్థ్యాలను ప్రదర్శించారు.

కులకచర్ల, సెప్టెంబర్ 21 : చౌడాపూర్ మండల పరిధిలోని మక్త వెంకటాపూర్ గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన ఎండీ షరీఫ్ కుమార్తె జాబీనా బేగం ఎస్ఐగా ఎంపిక కావడంతో శిక్షణ పూర్తి చేసుకొని గ్రామానికి వచ్చిన ఆమెను కాంగ్రెస్ పార్టీ చౌడాపూర్ మండల అధ్యక్షుడు ఎల్వటి అశోక్‌కుమార్ సన్మానించారు. మారుమూల గ్రామానికి చెందిన మహిళ ఎస్సైగా ఎంపిక కావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఆమె తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఎంఈవో, ఉపాధ్యాయులు

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 21: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఎంఈవో రాంరెడ్డి అన్నారు. మండలస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ప్రశాంత్‌కుమార్ (బొంరాస్‌పేట ఉన్నత పాఠశాల), శివకుమార్(జడ్పీహెచ్ఎస్ చౌదర్‌పల్లి), శరణప్ప(ఆశ్రమ పాఠశాల), సత్యవతి(నాగిరెడ్డిపల్లి), సీమా ఫర్వీన్(రేగడిమైలారం), సునీత(బురాన్‌పూర్), మహేశ్వరి(మదన్‌పల్లితండా), కావేరి(మదన్‌పల్లి), సీఆర్‌పి సోమ్లాను శనివారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సీలో ఎంఈవోతో పాటు ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ మార్గదర్శకులుగా ఉండాలని సూచించారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చేదిద్ద బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని రాంరెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల జీహెచ్ఎంలు హరిలాల్, రవీందర్‌గౌడ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు గోపాల్, నరేందర్‌గౌడ్, బాకారం మల్లయ్య పాల్గొన్నారు.

కులకచర్ల, సెప్టెంబర్ 21 : మండల పరిధిలోని చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా వచ్చిన దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తుప్పలి ఆనంద్‌కుమార్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ భారతమ్మ, మాజీ ఉపసర్పంచ్ వెంకటయ్య, గౌడ సంఘం అధ్యక్షుడు అమృతయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కులకచర్ల, సెప్టెంబర్ 21 : మండల పరిధిలోని ఘనాపూర్ గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణం కోసం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి రూ. 50లు విరాళం అందజేశారు. ఘనాపూర్ మాజీ ఎంపీటీసీ తనయుడు, బీఆర్ఎస్ నాయకుడు వార్ల వెంకట్ ద్వారా దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులకు విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో కురుమసంఘం అధ్యక్షుడు శివలింగం, బిజ్జూరం రాములు, కోమటి ప్రభు, బాలవర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మేకల హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

మర్పల్లి, సెప్టెంబర్ 21: గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని డాక్టర్ విజయ్ కుమార్ అన్నారు. పోషణ్ వారోత్సవాల సందర్భంగా శనివారం పట్లూర్ గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంగన్ వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ప్రజా ప్రతినిధులు

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

యాలాల,సెప్టెంబర్21: సమ సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర ఎంతో గొప్పదని ఎంపీడీవో పుష్పలీల అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో గురుపూజోత్సత మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బాలేశ్వర గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ అనంతయ్య హాజరై సర్వేపల్లి రాధకృష్ణన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో ఎంఈవో సుధాకర్ రెడ్డి మండల పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేత

లబ్ధిదారులకు మహాలక్ష్మి ధ్రువపత్రాలను అందిస్తున్న రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గుర్నాథ్‌రెడ్డి

కొడంగల్, సెప్టెంబర్ 21: తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా మహాలక్ష్మి పథకానికి సంబంధించి లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందజేస్తున్నట్లు రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గుర్నాథ్‌రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక అంగడి బజార్‌లోని పోస్టాఫీసు ముందు సమావేశాన్ని ఏర్పాటు చేసి లబ్ధిదారులకు మహాలక్ష్మి పథకం ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.500లకు గ్యాస్ సిలెండర్ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా రేషన్ షాపు నం.2 లబ్ధిదారులతో కొడంగల్ పరిధిలో పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉషారాణి, కౌన్సిలర్లు మధుసూదన్‌రావు యాదవ్, వెంకట్‌రెడ్డి, రమేశ్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, కోఆప్షన్ సభ్యులు, పురపాలక సిబ్బంది భరత్‌కుమార్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

కులకచర్ల, సెప్టెంబర్ 21 : పేకాట స్థావరంపై దాడి చేసి ఏడుగురిపై కేసునమోదు చేసి వారి దగ్గర ఉన్న మొబైల్ ఫోన్‌లు, రూ. 7600స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు కులకచర్ల ఎస్ఐ అన్వేశ్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామ సమీపంలో వైకుంఠధామం దగ్గర పేకాట అడుతున్నరని పక్కా సమాచారంతో శుక్ర వారం సాయంత్రం టాస్క్‌ఫోర్స్ అధికారులు, కులకచర్ల పోలీసుల ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి మొబైల్ ఫోన్‌లు, డబ్బులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

అస్తిపంజరం లభ్యం

మర్పల్లి, సెప్టెంబర్ 21: గుర్తు తెలియని వ్యక్తి అస్తిపంజరం లభ్యమైన ఘటన మర్పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని పట్లూర్ గ్రామ శివారులో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఘనాపూర్ గ్రామ సమీపంలోని ఓ ఫామౌజ్‌లో వాచ్‌మెన్‌గా పని చేస్తున్న బక్క నాగేశ్వరరావు ఆవులను మేపుతుండగా శుక్రవారం సాయంత్రం పట్లూర్ నుంచి ఘనాపూర్ వెళ్లే దారిలో రోడ్డు పక్కన ఫెన్సింగ్ లోపల దుర్వాసన రావడంతో వెళ్లి చూడగా గుర్తు తెలియని మృతదేహం పూర్తిగా కుళ్లిపోయి కనిపించిందని తెలిపారు.. నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేశ్ తెలిపారు. రెండు నెలల నుంచి మండలంలో ఎవరైనా కనిపించకుడా పోయినవారు ఉంటే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని కోరారు

గ్రామ వ్యవసాయ సహాయకులను నియమించాలి

బొంరాస్‌పేట, సెప్టెంబర్ 21 : గ్రామాల్లో వ్యవసాయ సహాయకులను నియమించాలని జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులు శనివారం జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఏఈవోలు క్షేత్రస్థాయిలో అధిక పని ఒత్తిడితో సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఒక్కో ఏఈవో పరిధిలో 9 వేల ఎకరాల వరకు సాగు భూమి ఉందని వీటితో పాటు రైతుబంధు, రైతుబీమా, పీఎం కిసాన్, పంటల నమోదు, పంట నష్టం సర్వే, పంటకోత ప్రయోగాలు, కొనుగోలు కేంద్రాలు, రైతు నేస్తం కార్యక్రమాలు, అవగాహన సదస్సులు వంటి 49 రకాల విధులను ఏఈవోలు నిర్వహిస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈవోల సంఘం జిల్లా అధ్యక్షుడు ఐజాక్ హెరాల్డ్, ప్రధాన కార్యదర్శి మల్లేష్, అసోసియేట్ కార్యదర్శి మశ్చేందర్, కోశాధికారి వంశీకృష్ణ , ఈవోలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

KIDNY STONES

★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం, 47 సం॥ అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones, Opp: పైర్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580. NT-332617

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073. NT-331771-All

BUSINESS OFFER

★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373. NT-338751-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

PUBLIC NOTICE

Notice hereby given to the general public that my client **MOHAMMED ABDUL IMAD, S/o: MOHAMMED ABDUL BASITH,** R/o: H. No. 8-1-40/A/60, Samatha Colony, Tolichowki, Hyderabad Agreed to purchase of Agriculture land in Sy. No. 264/అ2/1, Admeasuring Ac: 00:18, Sy. No. 264/అ/1, Admeasuring Ac: 00:32, Sy. No. 264/అ/2, Admeasuring Ac: 00:32, Sy. No. 264/అ/3, Admeasuring Ac: 00:32, and Sy. No. 275/అ1/2, Admeasuring Ac: 00:08, Total Admeasuring Ac: 03:02 Guntas, Situated at Pedda Ummenthal Village & G.P. Pudur Mandal, Vikarabad Dist from its law full owner and peace full possessor **SYED MOUZAM, S/o: SYED MAHMOOD** that the same was acquired by virtue registered Sale Deed D. No. 406 of 2018, registered at SRO Pargi, from Mohammed Abdul Baqi and Sy. No. 264/అ/6, Admeasuring Ac: 00:06, out of Ac: 01:18 Guntas, Situated at Pedda Ummenthal Village & G.P. Pudur Mandal, Vikarabad Dist from its law full owner and peace full possessor **SYED MUZAMMIL, S/o: SYED MAHMOOD** that the same was acquired by virtue registered Sale Deed D. No. 3906 of 2019, registered at SRO Pargi, from Golla Anjaiah. Anybody have any beneficial or right or interest any manner in above said property or any objection/s for the said sale transaction may contact or send their objection to the undersigned within a period of (7) days from the date of publication of this notice failing which the undersigned shall presume that nobody has objection for the said Sale and the transaction of the sale will be completed by registering the Sale Deed/s.

Sd/- **SYED EHTESHAM**
& Associates, Advocates
# 9-4-77/3/12, 403,404, 4th Floor, Commercial Block, Silver Castle, Yousuf Tekri, Tolichowki, Hyderabad-08. **Ph: 9347096241**
Date: 21.09.24

ARISTOTLE PG COLLEGE- School of Business Management

Approved by AICTE, New Delhi, Affiliated to Osmania University Hyderabad, Recognized by UGC under section 2(f) of UGC act, 1956
Ph- 9000800882. www.aristotle.ac.in . Email-principal@aristotle.ac.in

Admission Notification for MBA "B" Category Seats for the year 2024-25 (Non- Minority institution)

Course	Total Intake	"B" category Seats (30%)	College code
MBA	180	54	ARIS

Applications Form & instructions to candidates can be downloaded from www.aristotle.ac.in or may be obtained from the College on all working days from 9am to 4 pm. Filled in applications should be submitted on or before 30/09/2024 in the college .Cost of application is Rs-1,500/- and Tuition fee is Rs-40,000/-per year .The eligibility norms & admission procedure will be strictly as per Telangana Govt. order & TGCHE.

Sd/- Principal

KG REDDY College of Engineering & Technology AN AUTONOMOUS INSTITUTION

Approved by AICTE , New Delhi, Affiliated to JNTUH,Hyderabad (Non-Minority Institution)
Recognized by UGC under section 2(f) of UGC act 1956
Chilkur (Vill), Moinabad (Mdl), R. R Dist,TS-501504 Ph: 9490773777
Website: www.kgr.ac.in Email: info@kgr.ac.in

Notification for "B" Category Admissions into M. Tech for Academic year 2024-25

Courses	CSE	VLSI DESIGN	PGECET Counseling Code:KGRH1
Intake	24	24	
"B" Category Seats (30%)	7	7	

Application form & Instructions to candidates can be downloaded from www